# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

శుక్రవారం,
12 సెప్టెంబర్, 2025
సంపుటి: 16
సంచిక: 104
వేల: 05/-

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రష్యా సైన్యంలో చేరొద్దు..

- భారతీయులకు కేంద్రం కీలక సూచన

న్యూఢిల్లీ,
ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం లో కొందరు భారతీయులు రష్యా సైన్యం తరపున పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో రష్యా సైన్యం తమ తరపున పోరాడేందుకు బలవంతంగా వినియోగించుకుంటోందంటూ పలువురు బాధితులు ఇప్పటికే తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రం తాజాగా స్పందించింది. ఈ మేరకు కీలక సూచన చేసింది. రష్యా సైన్యం ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. భారతీయులు రష్యా సైన్యంలో చేరొద్దంటూ సూచించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్లు వస్తున్న నివేదికలు ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు ప్రకటనలో తెలిపారు. రష్యా సైన్యంతో పనిచేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించిందని చెప్పారు. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే -మిగతా 2 లో



## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు
# పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబాద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు– ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు– -మిగతా 2 లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 10 మంది మావోయిస్టులు మృతి..!

రాయ్‌పూర్
ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ ప్రాంతంలో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఇప్పటి వరకు పది మంది మృతి చెందినట్లు సమాచారం. ఇందులో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోందం బాలకృష్ణ సైతం ఉన్నట్లు సమాచారం. రాయ్‌పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. గరియాబంద్‌లో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయని.. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని -మిగతా 2 లో



### బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు
# నిర్దిష్ట గడవు

- కేసులో ముగిసిన విచారణ..
- తీర్పు రిజర్వ్ చేసీన సుప్రీం

న్యూఢిల్లీ,
పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు– సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, -మిగతా 2 లో



## యూరియా కృత్రిమ కొరతకు
# కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెంటర్ ప్రకటించిన నియామకాలు నిల్
- మీడియాతో బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్
కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు -మిగతా 2 లో



## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసంఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ

హైదరాబాద్
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. -మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

- విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్
నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ– పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు– కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై



-మిగతా 2 లో



## తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసిన కాంగ్రెస్ సర్కార్

- హైకోర్టు ఆదేశించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలి
- అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి
- కేటీఆర్ ఎక్స్ వేదికగా డిమాండ్

హైదరాబాద్
గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్లు గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల -మిగతా 2 లో

## నేడు రాధాకృష్ణన్
# ప్రమాణం చేసే ఛాన్స్

- హాజరుకానున్న మోడీ తదితరులు

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- మహా గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ
ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు– -మిగతా 2 లో

## గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

- విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
- కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఈడి



2 లో

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

(మొదటి తరువాయి)

గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండ్రస్టియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

(మొదటి తరువాయి)

ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు- రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టు-కొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్దతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 18002 వాహనములను కూడా స్వాధీనపరచుకోవడం జరిగిందని అన్నారు. నేరస్తులు తెలియని కేసులు 29858 (÷ఖఉక్ష) నమోదు చేసి రూ. లు 67.13 కోట్ల విలువ కలిగిన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనపర్చుకొని జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిదంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యముతో ఎన్నో పథకాలను మరియు చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు- చేయడము జరిగినదని పేర్కొన్నారు. అడవి సరిహద్దుల నిర్వహణకు పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మించడం, ?సాయుధ పోలీసు దళాలు కలప అక్రమ రవాణా అరికట్టడానికి తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. పి. డి. యాక్ట్ మేరకు టేకు అక్రమ రవాణాదారులను కూడా అరెస్టు చేయడం జరుగుతున్నదని, అటవీ శాఖ సిబ్బంది పోలీసు అధికారుల సాయముతో ఇపటివరకు (5) కేసులు నమోదు చేశామని అన్నారు. అటవీ శాఖ సిబ్బందిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నేరస్తులకు కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2118 వాహనాలు, (2008 మోటారు సైకిళ్ళు, ఎఫ్.బి.ఓ నుండి డి.ఆర్.ఓ వరకు, (110) మహీంద్ర తార్ జీపులు అటవీ క్షేత్రాధికారులకు అందించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం 2022 సంవత్సరంలో (1516) రిక్రూట్‌మెంట్ కొరకు అనుమతి ఇచ్చిందని, అందులో భాగంగా (1393) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (15) మంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, (18) మంది ఏసిఎఫ్ ఇతర పోస్టులు రిక్రూట్‌మెంట్ పక్రియలోఉన్నాయని పేర్కొన్నారు. అడవుల రక్షణ మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలను అరికట్టడం కోసం అనేక సమగ్ర చర్యలు ప్రారంభించబడ్డాయని అలాగే వన్యప్రాణుల ఆవాసాలను మెరుగుపరచడానికి పలు కార్యక్రమాలు చేపట్ట ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం' సందర్భంగా అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలుపుతూ మృతుల కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి అమరుల స్థూపం వద్ద ఈ సందర్భంగా అమూల్యమైన నివాళులు అర్పించారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి స్వీకరించారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీమ్ అహ్మద్, పిసిసిఎఫ్ హెడ్ సువర్ణ, పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్ ఏలు సింగ్ మేరు, సి సి ఎఫ్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ విభాగాల అధికారులు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

**కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

హైదరాబాద్

గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయారంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా




వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. కొందరు మావోయిస్టులు చనిపోయి ఉండవచ్చని ఐజీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలోని పల్లి-బార్సూర్ రోడ్డు ప్రాంతంలో ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు. ఈ క్రమంలో తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. దంతేవాడ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. మందుపాతరలను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ సమయంలో పేలుడు జరిగిందని పేర్కొన్నారు. ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని.. ఇందులో ఒకరు ఇన్‌స్పెక్టర్ అని పేర్కొన్నారు. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజబుల్ స్క్వాడ్ టీమ్ జవాన్ గాయపడ్డట్లు చెప్పారు. గాయపడిన ఇద్దరు దంతేవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని.. మెరుగైన వైద్య సంరక్షణ కోసం రాయ్‌పూర్‌కు హెలికాప్టర్ ద్వారా తరలించనున్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌కు చెందినవారని చెప్పారు.

# రష్యా సైన్యంలో చేరొద్దు.

(మొదటి తరువాయి)

ఆఫర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న వారిని వెనక్కి పంపించాలని కోరుతూ మాస్కో అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. అంతేకాదు బాధిత కుటుంబ సభ్యులను సంప్రదిస్తున్నట్లు పేర్కొన్నారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

(మొదటి తరువాయి)

వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

(మొదటి తరువాయి)

మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

# తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసిన కాంగ్రెస్ సర్కార్

(మొదటి తరువాయి)

ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నాను.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

(మొదటి తరువాయి)



రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.

మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

# ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**– టి యు జేఏసీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండమల్ల శ్రీనివాస్**



సంస్థాన్ నారాయణపూర%శీ%, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నేడు జరిగే తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహా ధర్నా కు భారీగా తరలిరావాలని తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండమల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పీడితను తొలగించుకొని తెలంగాణను తెచ్చుకున్న ఉ ద్యమకారులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, మంత్రులు,ఎమ్మెల్యేలు గాని ఉ ద్యమకారులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కొరకు,స్వపరిపాలన కోసం ఆత్మాభిమానం తో చేసిన ఉద్యమకారుల పోరాటాలను గుర్తుపెట్టుకోలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే (టియుజేఏసీ) మహా ధర్నాను ఏర్పాటు చేస్తున్నామని ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉ న్న ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు తెలంగాణ కొరకు పోరాడిన ప్రతి ఒక్కరు పాల్గొని టియుజేఏసీ కి నైతిక మద్దతునిస్తూ.. మహాధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.మహాధర్నా తర్వాత తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ఉంటా

**– చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు**



చండూరు, క్రైమ్ మిర్రర్: చేనేత కార్మికులకు తాను ఎప్పుడూ అండగా నిలుస్తానని...కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తూనే ఉంటానని చండూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు అన్నారు. చండూరుకు చెందిన చిలుకూరి మల్లేష్ అనే చేనేత కార్మికుడు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం, నిత్యవసరాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల పార్వతమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, చేనేత పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, సహకార సంఘం డైరెక్టర్ చిట్టిపోలు వెంకటేశం, సిపిఎస్ ఉపాధ్యక్షుడు ఏలె శ్రీనివాస్, ఏలే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వే తో తేటతెల్లం

# కానున్న అన్నపూర్ణ సొసైటీ భూ వివాదం

**– తమ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ని తాము చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటు**

**– ప్రజలు అన్ని గమనిస్తున్నారు :మేకల సునీత రాము యాదవ్**



క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై నిజానిజాలు వెలుగులోకి తేవాలని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్నపూర్ణ సొసైటీలో లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉ ండాల్సిన సొసైటీ స్థలం 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సొసైటీ సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని అన్నారు. కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయక ప్రజల ను మోసం చేస్తున్నారని ఆరోపించారు.గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు.నిజాయితీ ఉ ంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా మరియు ప్రజల ముందుంచాలని కార్పొరేటర్ సవాల్ విసిరారు.అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు.అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్, ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయటపెట్టాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ డిమాండ్ చేశారు. వెస్లీ సొసైటీ ప్రిన్సిపల్ వజ్ర కుమారి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ప్రస్తుతం అది న్యాయస్థానంలో కొనసాగుతుందని అలాంటప్పుడు రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ రోడ్డే వేయదల్చుకుంటే వజ్రకుమారిని కూర్చోబెట్టి నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ నాయకులు, విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షులు బొడిద రాజేష్, రెబ్బ వాసు, దేవి తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎల్ హెచ్ పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**– త్వరలోనే అన్ని గ్రామ, మండల కమిటీల నియామకం**

**– త్వరలో 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభ**

**– ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపుల దశరథ నాయక్**



క్రైమిరర్ కల్వకుర్తి(కడ్తాల్) ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలం మైసిగండి పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలలో గురువారం ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీ నియామక ప్రక్రియ నిర్వహించారు. ఈ కమిటీలో మైసిగండి గ్రామపంచాయతీ నుండి ఎల్ హెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్, గానుమర్ల తండా గ్రామపంచాయతీ నుండి జర్పుల కిషన్ నాయక్, పెద్దవేములోని బాయి తండా నుండి కొర్ర శ్రీను నాయక్, గడ్డమీది తండా నుండి సభావట్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. వారితోపాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పి ఎస్ గ్రామ కమిటీల ఎన్నికల తర్వాత మండల స్థాయి కమిటీలు, తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని తాలూకా స్థాయిలో 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు రానున్నారని చెప్పారు. బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని.. బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంతమందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపిస్తామని తెలిపారు. అదేవిధంగా అంచలంచలుగా ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నా వ్యక్తికి ఏ పార్టీ వారైనా సరే ఓడ గొట్టి తీరుతామని హెచ్చరించారు. రాబోవు కాలంలో భవిష్యత్తు తరాలు బహుజన వాదానిదేనని తెలిపారు. రాబోవు కాలంలో బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు తాలుకలో 35% బంజారా బిడ్డల ఓట్లు ఉన్నాయని బంజారా బిడ్డలు ఎవరికి అనుకుంటే వాళ్లే ఎమ్మెల్యేలు అవుతారని సూచించారు కావున మనం కలిసికట్టుగా పని చేయాలని బంజారా సోదరులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారద పాండు రమణ నాయక్ నాయకులు శ్రీను లక్ష్మణ్ నాయక్ సోమ్లా నాయక్ భీమ నాయక్ మోతిలాల్ రాజు రాజశేఖర్ జగన్ తేజు హరి నాగేష్ బన్సీలాల్ రమేష్ గణేష్ సరియా రవి దత్తు మల్లేష్ శ్రీకాంత్ రాజేష్ నరేష్ గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలో తెలుగు ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**– తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో జిహెచ్ఎం మునగాల శ్రీనివాసరావు**




క్రైమ్ మిర్రర్, నాంపల్లి పాఠశాల స్థాయిలో తెలుగు భాష ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని నాంపల్లి మండలంలోని ముష్టి పల్లి హై స్కూల్లో గురువారం నిర్వహించిన తెలుగు కాంప్లెక్స్ సమావేశాన్ని జిహెచ్ఎం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితం మాతృభాషతోనే ప్రారంభమవుతుందని అట్టి భాషను సులభతరం చేసి విద్యార్థికి అందించే గురుతర బాధ్యత తెలుగు ఉ పాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మాతృభాష కీలకమని కాంప్లెక్స్ స్థాయిలో చర్చించిన అంశాలు పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి, గట్టుప్పల మండలాల పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులంతా పాల్గొనగా ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయులుగా ఎన్నికైన తెలుగు ఉపాధ్యాయులు బి వెంకటేశం, నల్ల నరసింహ, నరసింహచార్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు దామోదరచారి, కృష్ణారెడ్డి పాల్గొనగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులందరికీ భోజన వసతిని కల్పించగా ఉపాధ్యాయులంతా కృతజ్ఞతలు తెలిపారు.

# చేనేత జాతీయ అవార్డు గ్రహీతలను సన్మానించిన

**– అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పుట్టపాక గ్రామానికి విచ్చేసి, చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్, గూడ పవన్ ఇంటికి వెళ్లి, వారితో సమావేశమై వారిని శాలువాతో సత్కరించినారు. తదనంతరం పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్దకు విచ్చేసి, కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు గ్రహీతలు సామల భాస్కర్, కొలను శంకర్ లను శాలువాతో సత్కరించినారు. అదేవిధంగా పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ గజం గోవర్ధన్ , జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ , ఆర్డీవో , డివో రాజేశ్వర్ రెడ్డి , ఎమ్మార్వో , ఎంపిడిఓ , సిడివో రమాకాంత్ గ్రామ కార్యదర్శి , పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీతలు, గ్రామ చేనేత ప్రముఖులు, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ గంజాయి దగ్ధం..

**– 52 లక్షల విలువ గల గంజాయిని కాల్చి బూడిద చేసిన నల్లగొండ పోలీసులు.**

**– మాధక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే, లక్ష్యంగా పోలీసుల కృషి**

**– గంజాయి అక్రమ రవాణ, విక్రయించినా కఠిన చర్యలు**

**– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):- మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం మోపడంతో, పాటు అక్రమ గంజాయి నివారణపై నిరంతర నిఘా పెడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని 18 కేసులలో, 207.056 కేజీల గంజాయిని, 118 గంజాయి చెట్లను, 173 మత్తు టాబ్లెట్ లను సీజ్ చేసి, కోర్టు ఉత్తర్వుల ప్రకారం, నిర్మానుషంగా జనావాసానికి దూరంగా ఉన్నటువంటి, నార్కట్పల్లి మండలం, గుమ్మలబావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు గురువారం జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా, జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారిపై, ప్రత్యేక నిఘా పెడుతూ, పట్టుబడి చేస్తున్నామన్నారు. జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా, వినియోగాలను అరికట్టడానికి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నామని, మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నొ దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి, జైలుపాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి**

జిల్లాలోని యువత మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో, పాఠశాలల్లో, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266కి సమాచారం తెలపాలని ఆయన కోరారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితునికి 21 ఏండ్లు జైలు జరిమాన.

**– గడిచిన సంవత్సర కాలంగా పోక్సోయాక్ట్ క్రింద 17 కేసులలో 18 మందికి శిక్ష.**

**– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):- జిల్లాలోని కట్టంగూర్ మండలం, దూగినవెల్లి గ్రామానికి చెందిన జడిగిల హరీష్ అనే వ్యక్తి, ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా అనుభవించించి, మోసం చేసిన ఘటనలో బాధితురాలు 23 జులై 2018న ఇచ్చిన పిర్యాదు మేరకు, నిందితుడిపైన పోక్సో యాక్ట్-2012 క్రింద, కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, గురువారం ఎస్సి/ఎస్టీ కోర్టు, అత్యాచారం, పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించింది. సెక్షన్ 376 ఐపీసీ, పోక్సో చట్టం సెక్షన్ 5(1), 6 అఫ్ పోక్సో యాక్ట్ 2012 ప్రకారం, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 25 వేల రూపాయల జరిమానతో పాటు, సెక్షన్ 420 ఐపీసీ ప్రకారం1 సంవత్సరం జైలు, 5 వేల రూపాయల జరిమానను కలిపి 21 సంవత్సరాల జైలు, 30 వేల రూపాయల జరిమానతో పాటు, బాధితురాలికి 5 లక్షల రూపాయలు నష్టపరిహారంగా, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని, న్యాయస్థానం తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గడిచిన సంవత్సర కాలంగా పోక్సో యాక్ట్ ప్రకారం 17 కేసులలో 18 మంది నిందితులకు, న్యాయస్థానం జైలు శిక్షను, జరిమానను విధించడం జరిగిందని, ఎవరైనా మైనర్ బాలికలపై, ఆత్యాచారాలకు పాల్పడితే, ఎప్పటికైనా శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కేసులో సరైన సాక్ష్యదారలు సేకరించి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్షపడే విధంగా చేసిన, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐలు క్యాస్ట్రో రెడ్డి, యస్ఐ రంజిత్ కుమార్, ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి, కట్టంగూర్ యస్ఐ రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడివో రువ్వా నాగరాజు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# బాధిత కుటుంబానికి అండగా డిఎన్ఆర్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊరుకొండ) కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన పోలె భవాని మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయూబ్ పాషా, ఊర్కొండపేట దేవస్థానం కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు రొడ్డ బంగారు, వెంకటయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో రుద్రాక్షల మేళా ప్రారంభించిన మానుకొండ రాధా కిషోర్



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) ఖమ్మం కార్పొరేషన్ పరిధి బైపాస్ రోడ్ లో గల త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో రుద్రాక్ష మేళ ను ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాధా కిషోర్ మాట్లాడుతూ రుద్రాక్షలు ధరించి వాటి ప్రతిఫలాలు పొందాలని అన్నారు. గురూజీ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రుద్రాక్ష ఎంత ప్రవితమైనదని అంతే విధంగా అంత శక్తి కలుగుతుంది మందులు వాడితే తగ్గని రోగాలు కూడా రుద్రాక్ష ధరించడం వల్ల తగ్గుతాయని అన్నారు అంతేకాకుండా మనుషుల పుట్టిన తేదీని బట్టి వాళ్ళ తగ్గట్టు రుద్రాక్షలు ఏర్పాటు చేస్తానని తాను చేసిన కార్యక్రమాల వలన బెనారస్ యూనివర్సిటీ డాక్టరేట్ కూడా ప్రధానం చేసిందని అన్నారు ఈ రుద్రాక్ష మేళ ఈనెల 18వ జరుగుతుందని అన్నారు.

# పాల్వాయి విగ్రహ పున:ప్రతిష్టాపన



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు పట్టణంలోని గుండ్రపల్లి చౌరస్తాలో దివంగత రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి విగ్రహం గతంలోనే ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్డు విస్తరణ పనుల్లో విగ్రహాన్ని తీసి పక్కకు పెట్టారు. కాగా గురువారం తనయురాలు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి చండూరుకు విచ్చేసి విగ్రహ పున:ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, పాల్వాయి అభిమానులు పాల్గొన్నారు.

# రసాయన వాడకాలపై అవగాహన కల్పించాలి



మునుగోడు క్రైమ్ మిర్రర్: వ్యవసాయదారులకు సాగు చేసిన పంటలపై రసాయనాలు వాడకాలపై అవగాహన కల్పించాలి అని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లికంటి రాఘవేందర్ అన్నారు..గురువారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ రైతాంగం ఆరు నెలలు కష్టపడి సాగుచేసిన పంటకు ఒకవైపు యూరియా ఎరువుల కొరత,వర్షాలు కురవడంతో పంటలు వైరస్ బారిన పడుతున్నాయని,ప్రతి క్లస్టర్ లో వ్యవసాయదారులకు పంటలపై ఎరువులకు రసాయనాలు వాడకాలపై రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యములో అవగాహన కల్పించాలని కోరారు..

# కార్మికుడి కుటుంబానికి బియ్యం అందజేత



మునుగోడ్ క్రైమ్ మిర్రర్: మునుగోడు గ్రామ పంచాయతీ కార్మికుడు,మాజీ మండల అధ్యక్షుడు రావిరాల శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు..గ్రామానికి చెందిన యువకులు ,శ్రీను దశదిన కార్యక్రమములో పాల్గొని 50 కేజీల బియ్యం కుటుంబసభ్యులకు అందజేశారు..కార్మికుడు పందుల నరసింహ,గ్రామ యువకులు దుబ్బ పురుషోత్తం,కంచర్ల సందీప్,పందుల నర్సింహ,పందుల సుధాకర్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**– కారును తప్పించ బోయిన ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం**



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ శివారులో కారును తప్పించ బోయిన ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం ఈ సంఘటనకు సంబంధించి డ్రైవర్, ప్రయాణికుల వివరాలు.. నల్గొండ ఆర్టీసీ డిపోకు చెందిన టీజి 05 జెడ్ 0045 నెంబర్ గల బస్సు చండూరు మీదగా చౌటుప్పల్ కు వెళ్తుండగా ఘటన.... జనగాం గ్రామ శివారులో రోడ్డు పక్కన ఆగి ఉన్న కారు ఒకేసారి రోడ్డుపైకి రావడంతో డ్రైవర్ శ్రీనివాసరెడ్డి కారును తప్పించడంతో బస్సు పక్కకు దూసుకుపోయింది. బస్సు టైర్లు భూమిలోకి దిగబడి బస్సు ఇంజను భూమికి ఆనడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ తెలిపారు. ఎవరికి ఎట్లాంటి అపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఆదర్శ కాలనీలో ప్రధాన రహదారిపై డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు

**– 11 గండిపేట్ 01**



గండిపేట్ : క్రైమ్ మిర్రర్ రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీ ప్రధాన రహదారిలో గత వారం రోజులుగా తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటోంది. రహదారిపై డ్రైనేజీ నీరు నిరంతరం ప్రవహిస్తూ మురికితో నిండిపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు ఈ రహదారిని ఉపయోగించుకోవాల్సి వస్తుండగా, నిల్వవున్న డ్రైనేజీ నీటితో కూడిన దుర్వాసనను భరించలేక విసుగుపడుతున్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై జారిపడే ప్రమాదం ఎక్కువవుతుండగా, చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ ఇప్పటికే వారం రోజులుగా రోడ్డు మీద మురికి నీరు ప్రవహిస్తోంది. ఈ దుర్వాసనతో ఇళ్లలో కూడా కూర్చోలేని పరిస్థితి. వర్షాకాలం కాబట్టి ఈ నీటిలో దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు పలుమార్లు అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదని వారు ఆరోపించారు. రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారకముందే సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, ఈ ఘటనను ఖండించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫెరోజ్ గూడ హిందూ స్మశానవాటికలో జరుగుతున్నా మౌలిక వసతులు, సుందరికరణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక బస్తీ వాసులతో కలిసి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, ఎడ్ల ప్రభాకర్, బస్తి పెద్దలు ఎడ్ల సదానంద్, యాదయ్య, బిఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు కాతురాయ కవిత, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి**

**– బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్**




కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బీఆర్ఎస్వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు దగర నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేస్తుంటే అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కి తరలించడం దారణమని బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ మాట్లాడతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ –1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవో నెం 29 రద్దు చేసి, జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలని, గ్రూప్ –1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలని, గ్రూప్ –1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. లేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని, గ్రూప్ –1 బీఆర్ఎస్వి అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు, అఖిల్, కళ్యాణ్, రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ దుర్గ, అక్షయ, రమణ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ది చెన్నై సిల్క్స్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్లు

**– దసరా, దీపావళి సందర్భంగా ఫెస్టివల్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి**

**– ది చెన్నై సిల్క్స్ స్టోర్ మేనేజర్ నాగేందర్**



కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : ది చెన్నై సిల్క్స్, శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15వ తేదీన స్టోర్ కు సంబంధించి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేర్ తోపాటు వివిధ రకాల వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని సైతం పురస్కరించుకొని ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ నాగేందర్, ఏజీఎం రవికాంత్, పిఆర్ఓ యోగానంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రినగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ రిపేరింగ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శాస్త్రినగర్ లో రూ.30 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు పనులను గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక బస్తీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు కమిటీ హాల్ రేకుల షెడ్డు యొక్క హైట్ పెంచుతూ వధూవరులకు రూమ్ నిర్మాణం కొరకు పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కమిటీల వల్ల బస్తీలో ఏ చిన్న కార్యమైన, వివాహమైన అందరికీ అందుబాటులో వచ్చే విధంగా తీర్చి దిద్దడం జరిగిందని, కాబట్టి బస్తి వాసులు ఈ కమిటీలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రాష్ట్ర నాయకులు కుతాడి రాములు, శివశంకర్ గౌడ్, సాగర్, కృష్ణ, బద్రిశంకర్, అఫ్జల్, బెట్టు శీను, మధు, డబ్బా రాజు, శ్రీను, ప్రభాకర్, ఉదయ్, విశ్వనాథ్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## హత్య చేసిన పని వాళ్ళను కటినంగా శిక్షించాలి

**– కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ విఫలం**

**– కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లిలో స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళ ను కటినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయింది అని, కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కెపిహెచ్బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు. హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారిచట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని, తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా భవిష్యత్ పోరాటం

**– సొంతగూటికి చేరుకున్న వద్దిగళ్ల బాబు**



తుర్కయంజాల్, సెప్టెంబర్ 11: బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాల్సిన అవసరం ఉందని బీఎస్పీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ నాయకుడు వద్దిగళ్ల బాబు తిరిగి బహుజన్ సమాజ్ పార్టీ గూటిలో చేరారు. ఇబ్రాం శేఖర్ సమక్షంలో వద్దిగళ్ల బాబు బీఎస్పీలో చేరారు. ఈ మేరకు ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు ఇబ్రాం శేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి బీఎస్పీ సత్తా చాటుతామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీట్లు కేటాయించాలని సూచించారు. అణగారిన ప్రజలంతా ఏకతాటిపైకి వస్తేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ బీఎస్పీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కోహెడ సెక్టార్ అధ్యక్షుడు శీలం అంగద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌లి



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ ను సన్మానించిన నాగా సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11 ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఘనంగా సన్మానించారు. జిల్లా పర్యటనకు వచ్చిన కార్పొరేషన్ చైర్మన్ ప్రితమ్ సుజాతనగర్ లోని నాగా సీతారాములు ఇంట్లో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రితమ్ ను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రీతమ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ సి సెల్ రాష్ట్ర కన్వీనర్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పతి కుమార్, ఖమ్మం జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య ఎస్ సి సెల్ నాయకులు గద్దల. రమేష్ తధితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11 యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. పాల్వంచ (నవభారత్) కే ఎన్ ఏం ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు,జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు మరియు పాల్వంచ ఎస్సై సుమన్,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



తుర్కయంజాల్, సెప్టెంబర్ 11: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వనస్థలిపురం సీఐ మహేష్ పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ఇందిరమ్మ కాలనీలో స్థానిక ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సీఐ మహేష్ మాట్లాడుతూ యువత అనవసర వివాదాల్లో తలదూర్చి, భవిష్యత్ పాడు చేసుకోవద్దని సూచించారు. గొడవలు, మద్యపానం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇందిరమ్మ కాలనీలో జరిగిన గొడవలు తమ దృష్టిలో ఉన్నాయని తెలిపారు. నిందితులపై తగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, ఎవరి ప్రలోభాలకు పోలీసులు తలొగ్గరని తేల్చి చెప్పారు. గొడవకు సంబంధించి అన్ని దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయని, అవి కోర్టుకు సమర్పించి, నిందితులకు శిక్షపడేలా చూస్తామన్నారు. ఎవరు అపోహలకు గురికావొద్దని, అనవసరంగా గొడవలకు దిగి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, నాయకులు వెంకటేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ కు బస్సు సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, రైతులు, విద్యార్థులు ప్రతిరోజూ ప్రయాణం కోసం ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా కాలేజీకి వెళ్లే సమయం తిరిగి వచ్చే సమయంలో విద్యార్థినీలు ఆకతాయిలో అల్లర్ల ఎదురుకోవడం జరుగుతుందని, మల్లాపూర్ మీదుగా సుల్తాన్పూర్ గ్రామం పక్కనుండి పహాడ్ షరీఫ్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, తుక్కుగూడ, కందుకూర్, కడ్తాల్, అమంగల్, కల్వకుర్తి వంటి ప్రదేశాలకు అనేక ఆర్టీసీ బస్సులు వెళ్తున్నా, సుల్తాన్పూర్ లో బస్సు ఆపకపోవడం గ్రామ ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తోంది, ఈ అన్యాయాన్ని గ్రామస్తులు భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములన్న దృష్టికి తీసుకురావడంతో, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కలిసి మీధాని డిపో అధికారి గురు స్వామికి వినతి పత్రం సమర్పించారు. బిజెపి నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ తక్షణమే బస్సు సేవలు ప్రారంభించాలని తెలుపగా బస్ డిపో అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సుల్తాన్పూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్సు సేవలు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్, సుల్తాన్పూర్ గ్రామస్తులు యాదిరెడ్డి, రామాచారి, కళ్లెం మురళీధర్ రెడ్డి, రవి, మలేష్, నర్సింహా, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, జోగయ్య, దేవమ్మ, జయమ్మ, ఈరమ్మ, కృష్ణవేణి, యాదమ్మ, మంగమ్మ, నిర్మల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ విడుదల ఎప్పుడు..??

**– నగర కార్యదర్శి పేట సాయి**



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని ఈ సందర్భంగా నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారు ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు మీరు ఇచ్చే బిక్ష కాదు అది మీరు గుర్తుపెట్టుకోవాలి రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏబీవీపీ ఒకటే చరిస్తుంది విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, మణికంత, వరుణ్ పాల్గొన్నారు

## కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదు

**– కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదు**
**– ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాద్ధాంతం చేస్తున్నాయి**
**– డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదని ప్రతిపక్ష నాయకులు కావాలని రాద్ధాంతం రాజకీయం చేస్తున్నారని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలుసని భీమ్ రెడ్డి,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు 670 క్వింటాళ్లు మండలానికి యూరియా సప్లై చేశామని, రైతులు ఎలాంటి ఆవేదనకు గురికావద్దని, ప్రభుత్వం ఎన్ని క్వింటాళ్ల యూరియా అయినా అందించడానికి కృషి చేస్తుందని వారు తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం యూరియా రవాణా సప్లై చేయడంలో జాప్యం చేస్తుందని అది ఒకసారి రైతులు గమనించాలని వారు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈరోజు 200 క్వింటాళ్ల యూరియా మండలానికి వచ్చే విధంగా ప్రయత్నం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ కుమార్ చౌడాపూర్ మండల ఎస్టి సెల్ అధ్య క్షులు గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 156 సర్వే నంబరులో అక్రమ చదును ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన రాఘవేందర్ యాదవ్





11గండిపేట్03 గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ పరిధిలోని టిఎన్జీవోఎస్ కాలనీకి ఆనుకొని ఉన్న బంజారా బస్తీవాసులకు ప్రభుత్వం 156 సర్వే నంబరులో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో వివాదం తలెత్తింది. స్థానికుల సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులు జెసిబి సాయంతో ఆ స్థలాన్ని చదును చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, నాయకులు మైస్ రెడ్డి, కార్యకర్తలతో కలిసి అక్కడికి చేరుకుని పరిశీలించారు. స్థలాన్ని చదును చేస్తున్న వారిని సంబంధిత పత్రాలు ఉన్నాయా అని అడగగా వారు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఈ నేపథ్యంలో అక్కెం రాఘవేందర్ యాదవ్ రాజేంద్రనగర్ ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆ స్థలానికి సంబంధించి ప్రభుత్వము ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఎమ్మార్వో స్పష్టం చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బంజారా బస్తీవాసులు అక్కడ పనిచేస్తున్న జెసిబిని నిలిపివేశారు.

## యూరియా ఇపించండి సారు అని ఎస్సై కాళ్ళు మొక్కిన రైతు

**– గంటల తరబడి లైన్లో నిలబడిన దొరకని పరిస్థితి**




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు ఆరు కాలాలు కష్టపడి పండించే పంటకు దిగుబడి రావాలని ఎంతో ఆశతో సకాలంలో విత్తనాలు ఎరువులు సరిపడేటట్లు అందించటం ప్రభుత్వాల యొక్క బాధ్యత. కానీ రైతులు వర్షాకాలంలో వరినాట్లు వేసి నెలలు గడుస్తున్నా కూడా ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు పడవలసిన అవసరం వచ్చి పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ఎక్కువ దిగుబడి రావాలంటే సకాలంలో యూరియా వేయకపోవడంతో వరి పంట దిగుబడి తక్కువ రావడం జరుగుతుంది. ఒక ఎకరాకు 40 బస్తాలు పండే వరి యూరియా వాడకపోవడంతో 25 30 బస్తాల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. యూరియా షాటేజ్ గా ఉండడం వల్ల రైతులకు సకాలంలో దొరకడం లేదు. కనుక రైతులు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు మండల కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ కార్యాలయాల దగ్గర బారులు తీరే పరిస్థితి ఏర్పడింది. ఎంతమంది ముందు వరుసలో ఉంటే వారికి అధికారులు కూపన్ల ద్వారా ఒక్కొక్కరికి రెండు యూరియా బస్తాలు అందిస్తున్నారు. మిగతావారు కూపన్స్ దొరకక ముఖం చాటేసుకొని వెన్ను తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ పొలాల్లో ఉండవలసిన రైతులు మండల కేంద్రాలకు వెళ్లి ఎండనక వాననక నాలుగు రోజులు వరుసలో నిలిచిన కూడా యూరియా బస్తాలకు కూపన్స్ దొరకక వారి ఆవేదనను అర్థం చేసుకునే నాయకులు అధికారులు లేకపోలేదు. ఎస్సై కాళ్లు మొక్కిన రైతు: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గురువారం రైతులు యూరియా కోసం మండల కేంద్రంలోని గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సెంటర్ దగ్గర మండలంలోని ప్రతి గ్రామం రైతులు వరుసలో నిలబడి ఒకరి ఒకరు కొట్టుకునే పరిస్థితి ఏర్పడడంతో స్థానిక ఎస్సై తమ సిబ్బందితో రైతులను కట్టడి చేయడానికి వెళ్లారు.యూరియా బస్సులు దొరకడం లేదని రైతులు ఎస్సై కి వివరించే క్రమంలో అక్కడ ఉన్న ఒక రైతు ఎస్ఐ కాళ్లపై పడి యూరియా ఇప్పించండి సారు మా పంటలను రక్షించుకుంటాం అని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులతో ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడి యూరియా రైతులకు అందేటట్లు చూడాలని వారు సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘణ సన్మానం




క్రైమ్ మిల్లర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బోట్యానాయక్ తాండ ప్రాథమిక పాఠశాల నుండి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సుధీర్, విజయ వర్ధన్ ఉపాధ్యాయులను అలాగే ఉత్తమ సిఆర్పి గా అవార్డు తీసుకున్న మహిపాల్ ను బోట్యానాయక్ తాండ వాసులు గురువారం ఘనంగా సన్మానించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో సముదాయ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో విలువైందని విద్యార్థుల యొక్క భవిష్యత్తును నిర్ణయించే వృత్తి అని అవార్డు అందుకున్న ఉపాధ్యాయుల సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల పాఠశాల ఛైర్పర్సన్ శ్రీలత,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య , ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, శశి కుమార్, సుమతి, మల్లేష్, రహీం, స్వామి, అంగన్వాడీ టీచర్ సోనాలి, మహిళా సంఘ అధ్యక్షులు రాములమ్మ గ్రామస్తులు రమేష్, అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలంటూ కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో రైతులు ప్రజాసంఘాల ధర్నా

**– యూరియా పంపించాలని వ్యవసాయ అధికారులతో మాట్లాడి ఎస్సై రమేష్ కుమార్**
**– అదనంగా యూరియా లారీ వచ్చే విధంగా హామీ ఇవ్వడంతొ ధర్నాను విరమింప చేసిన రైతులు**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో యూరియా కోసం పరిగి పరిరక్షణ సమితి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులతో కలిసి గురువారం ప్రధాన చౌరస్తా వద్ద ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడ్డ యూరియా దొరకడం లేదని, ఎండకు వానకు రైతులు లైన్లో నిలబడిన ప్రభుత్వ పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, యూరియా కావాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సరైన సమయంలో పంటకు యూరియా వేయకపోతే వరి పంట దిగుబడి రాదని,పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై రమేష్ పోలీసులు జోక్యం చేసుకొని రైతుల ధర్నాను ఆందోళనను విరమింప చేయాలని ప్రయత్నం చేయగా ఓ రైతు ఎస్ఐ కాళ్లపై పడి యూరియా ఇప్పించాలని కన్నీరు పెట్టుకున్నాడు. వ్యవసాయ అధికారులతో మాట్లాడి అదనంగా యూరియా బస్తాల లారీని కుల్కచర్ల మండలానికి పంపించాలని అధికారులతో మాట్లాడడంతో రైతులు ధర్నాలు విరమింప చేశారు. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జెట్టిగాళ్ల వెంకటయ్య,బీఎస్పీ పార్టీ పరిగి నియోజకవర్గ ఇన్చార్జి దండు వెంకట్, యువజన సంఘాల నాయకులు,శ్రీశైలం,భాస్కర్ నరసింహులు,శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యాబుద్ధులు నేర్పించాలి

**– రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్**







11గండిపేట్04 గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులకు ఉత్తమ విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ అన్నారు. గండిపేట మండల ఉపాధ్యాయుల దినోత్సవాన్ని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానకిఇ ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యాబుద్ధులు నేర్పిస్తు వారి ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, ఎంఈవో సునీల్కుమార్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, నాయకులు మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గోకరి సురేష్గౌడ్, సాగర్గౌడ్, పాపయ్యయాదవ్, మాజీ కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

**– డ్రగ్స్ రహిత సమాజస్థాపనకు ప్రతి పౌరుడు సహకరించాలి : సీఐ వెంకటేశ్వర్లు**



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. గంజాయి బారిన పడిన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ..చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతలభారిన పడతారన్నారు అని మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని బాధ్యతను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్ఐఆర్డీలో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ వర్క్షాప్



11గండిపేట్05 గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్కు చెందిన ఎస్ఆర్ శంకరన్ చైర్ నిర్వహించిన రెండు రోజుల జాతీయ వర్క్షాప్ ఆన్ స్కిల్లింగ్ రూరల్ ఇండియా స్ట్రాటజీస్ ఫ్రర్ ఇన్క్లూజివ్ గ్రోత్ అండ్ లైవ్లిహుడ్ జనరేషన్ గురువారం ప్రారంభమైంది. డిమాండ్%–%సైడ్ స్కిల్లింగ్ అవసరాలను నిజమైన ఆర్థిక అవకాశాలతో సమలేఖనం చేయడం, స్కేలబుల్ స్కిల్లింగ్ మోడల్లకు ఆర్థిక, సంస్థాగత మద్దతును సమలేఖనం చేయడం, యాక్సెస్, సామర్థ్య అంతరాలను తగ్గించడానికి సాంకేతికత, ఆవిష్కరణలను ఉపయోగించడం, జీవనోపాధి అభివృద్ధికి సమ్మిళిత, స్థిరమైన విధానాలను ప్రోత్సహించడం ఈ వర్క్షాప్ లక్ష్యమన్నారు. ఎన్ఐఆర్డీపీఆర్ క్యాంపస్లోని ఎస్.కె.రా కాన్ఫరెన్స్ హాల్ జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ శంకరన్ చైర్(గ్రామీణ కార్మిక) చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ పాల్గొన్నారు. ఎన్ఐఆర్డీపీఆర్, సీఈడిఎఫ్ఐ, అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ప్రత్యప్రాతిమ్సాహు వర్క్షాప్ లక్ష్యాల గురించి క్లుప్తంగా వివరించారు. భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సుమితా ద్రావర్ ముఖ్య ఉపన్యాసం చేశారు. ఇన్స్టిట్యూట్లో



వర్క్షాప్ను నిర్వహించడంలో మద్దతు ఇచ్చినందుకు ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్కు కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా నైపుణ్యాన్ని పెంచాలని ఆమె అన్నారు. అనేక పథకాలు ఉన్నప్పటికి మనం నైపున్యాన్ని పెంచగలమా, ప్రతిభించించగలమా అని అడిగినప్పుడు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, జ్ఞాన ఆర్థిక వ్యవస్థల సృష్టికి ప్రాముఖ్యత ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన బోయపల్లి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనీలో రోడ్ నంబర్ 7, 8లలో గత ప్రభుత్వంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, శాంక్షన్ చేసిన పెండింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డికి, మునిసిపల్ కమిషనర్ సరస్వతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నాగేందర్, రమేష్, మురళి, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, లింగా రెడ్డి మరియు కార్యవర్గం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలంలో యూరియా కొరుత లేదు



ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాద్ధాంతం ఇప్పటివరకు 670 క్వింటాళ్లు మండలానికి సప్లై చేశాం కేంద్రం యూరియా రవాణా సప్లై చేయడంలో జాప్యం చేస్తుంది స్థానిక శాసనసభ్యులు గౌరవ టిఆర్ఆర్ గారితో ఫోన్లో మాట్లాడి రేపు 2 %శీశీ% కింటాళ్లు మండలానికి వచ్చే విధంగా ప్రయత్నం చేశారు ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి గారు జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్ బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ చౌడాపూర్ %యా% సెల అధ్యక్షులు గోపాల్ నాయక్ పాల్గొన్నారు

### ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం

**– రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్**



11గండిపేట్02 గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్లోని రాధానగర్, పద్మశ్రీహిల్స్ కాలనీ, పీఎన్టీ బి%–%బ్లాక్, డాక్టర్ కాలనీలో అత్యవసర పనులకు డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం కోసం అంగీకారం తెలుపుతూ 2.5 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంజూరు పత్రాన్ని కార్పొరేషన్ నాయకులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, పాపయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదు

**– ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాద్ధాంతం చేస్తున్నాయి**
**– డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదని ప్రతిపక్ష నాయకులు కావాలని రాద్ధాంతం రాజకీయం చేస్తున్నారని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలుసని భీమ్ రెడ్డి,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు 670 క్వింటాళ్లు మండలానికి యూరియా సప్లై చేశామని, రైతులు ఎలాంటి ఆవేదనకు గురికావద్దని, ప్రభుత్వం ఎన్ని క్వింటాళ్ల యూరియా అయినా అందించడానికి కృషి చేస్తుందని వారు తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం యూరియా రవాణా సప్లై చేయడంలో జాప్యం చేస్తుందని అది ఒకసారి రైతులు గమనించాలని వారు తెలిపారు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈరోజు 200 క్వింటాళ్ల యూరియా మండలానికి వచ్చే విధంగా ప్రయత్నం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ కుమార్ చౌడాపూర్ మండల ఎస్టి సెల్ అధ్య క్షులు గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్ చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదు



11గండిపేట్06 గండిపేట్(క్రైం మిర్రర్): బైక్‌లపై విన్యాసాలు చేస్తూ రాష్ డ్రైవింగ్ చేస్తున్న రెండు వాహనాలను, ముగ్గురు వ్యక్తులను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వైపు ఆలీబాద్‌కు చెందిన అహ్మద్ బిన్ ఫరూక్ టిఎస్12ఈకే5246, బిలాల్‌నగర్‌కు చెందిన సమద్ టిఎస్12ఈపి6752 నెంబర్ గల వాహనాలను రాష్‌గా డ్రైవ్ చేయడంతో పాటు విన్యాసాలు చేస్తున్నారని ఆన్‌లైన్‌లో ఫిర్యాదు అందిందన్నారు. వెంటనే వాహనాలను ట్రేస్ చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఏసీపీ బాలాజీ, సిఐ రాజు, సిబ్బంది తదితరులు

## గుర్తు తెలియని మృతదేభం లభ్యం



11గండిపేట్10 గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభించింది. వివరాల ఇలా ఉన్నాయి దుర్గానగర్‌లోని వైష్ణవి వైన్స్ షాప్ పర్మిట్ రూమ్ వద్ద ఒక మగ వ్యక్తి వయస్సు 60%-%65 మద్యం తాగుతూ కిందపడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అతిగా మద్యం తాగడం వల్ల గానీ మరేదైనా అనారోగ్యంతోగాని మరణించి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే ఫోన్ నెంబర్ 8712568230, 9490617459లలో సంప్రదించాలని కోరారు.

## గండిపేట సీబీఐటీ కాలేజీలో అంటి-రాగ్గింగ్ అవగాహన కార్యక్రమం



11 గండిపేట్ 11 గండిపేట్ : క్రైమ్ మిర్రర్ గండిపేటలోని సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం అంటి-రాగ్గింగ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడానికి రాగ్గింగ్‌ను పూర్తిగా నిర్మూలించడం అత్యవసరమని అన్నారు. రాగ్గింగ్‌లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సీబీఐటీ మేనేజ్‌మెంట్ సభ్యులు డాక్టర్ లింగారెడ్డి, శ్రీధర్, సెక్టర్ ఎస్ఐ మురళీధర్ విద్యార్థులకు రాగ్గింగ్ వల్ల కలిగే మానసిక, శారీరక ప్రభావాలను వివరిస్తూ, సానుకూల దృక్పథంతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. సుమారు 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాగ్గింగ్ నివారణపై అవగాహన పెంచుకున్నారు. విద్యార్థులు కూడా రాగ్గింగ్ పూర్తిగా అరికట్టేందుకు తమ వంతు సహకారం అందించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం

- ర్యాలీని శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి
- బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో గురువారం బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న జరిగే మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా జరుపుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, జగద్గిరిగుట్ట డిఐ నరేందర్ రెడ్డి, ఎస్సైలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## అక్టోబర్ 12వ తేదీన ఐదు ఏళ్ల లోపు వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించా

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు**




11గండిపేట్07 గండిపేట్(క్రైం మిర్రర్): అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్ నేషనల్ ఇమినైజేషన్ దినోత్సవం లో పోలియో కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉప వైద్యాధికారులకు, వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్మినేషనల్ ఇమ్యునైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమంలో ఐదు ఏళ్ల లోపు వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నవజాత శిశువులకు కూడా వేయాలని కోరారు. అక్టోబర్ 12న ఆదివారం రోజు పోలియో బూతులలో చుక్కలు వేస్తారని 13 నుంచి 15వ తేదీ వరకు గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఐదు సంవత్సర వయసు గల లోపల ఉన్న ప్రతి ఒక్క శిశువులకు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందిని, ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను, మహిళా గ్రూపులను భాగస్వామ్యం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురారి, జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శిభ హయత్, జిల్లా ఉపవైద్యాధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ గీత, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సుధ, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వినోద్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాకేష్, డాక్టర్ పూనమ్, డెమో శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ నాయకుడు తొండుపల్లి మల్లేష్‌కు 79 వేలు అందజేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



11గండిపేట్08 గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు, ప్రస్తుత బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు తొండుపల్లి మల్లేష్ దశదిన కర్మ రాజేంద్రనగర్‌లోని నవజ్యోతి యూత్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరైయ్యారు. తొండుపల్లి మల్లేష్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పి కార్యకర్తలు అందరూ కలిసి 79 వేల రూపాయలను సేకరించి వారి కుటుంబ సభ్యులకు ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, జె.రవి, బోసుపల్లి ప్రతాప్, బచలగల రమేష్, కోరని సదానందం, మల్లేష్‌యాదవ్, సందీప్‌ముదిరాజ్, బండారి బాలకృష్ణ, ఈ.వేణుగోపాల్, భాస్కర్, జ్ఞానేశ్వర్, రఘుమరెడ్డి, రవి, కిరణ స్వామి, పెంటయ్య, యాదగిరి, వనితరెడ్డి, సరితారెడ్డి, శశిధర్, మీసాల జంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి రైల్వే గేట్ సమస్య పరిష్కరించేంది ఎప్పుడు...

**- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, మండిపడుతున్న స్థానిక ప్రజలు**



11గండిపేట్09 గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి రైల్వే గేట్ వద్ద తవ్వకాలు చేసి గోడ నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో దీన్ని తాత్కాలికం అని చెప్పినా, ఇప్పుడు అది శాశ్వతంగా మారి బస్తీ ప్రజలకు మరింత ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రజలు గత నాలుగేళ్లుగా సమస్యపై అనేకసార్లు ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఎంపీకి దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది ఒక్కరూ పట్టించుకున్న దాకలలు లేవు. దీంతో విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి గోడలెక్కుతూ వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ ఈ సమస్యపై స్పందించి బస్తీవాసులకు శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణమే గేట్కకి అడ్డంగా కట్టిన గోడని తొలగించి రోడ్డుని యధావిధిగా రాకపోకలకు అనుమతివ్వాలని లేనిపక్షంలో రైల్వే గేట్ పైనుంచి ఫ్లవర్ కానీ అండర్ పాస్ కాలనీ నిర్మించి బస్తీల ప్రజలకు రావడానికి వెళ్లడానికి అంతరాయం లేకుండా చూడాలని రైల్వే అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను బస్త వాసులపై దయవుంచి రైల్వే స్టేషన్ మార్గం ద్వారా రాకపోకలు ఉండే విధంగా చూడాలని కుంటున్నారు.



## కొత్తూరులో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దయ్యాల రాజు మృతి

**- రాజు అకాల మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**- భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా రాజు అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు దయ్యాల రాజు అకాల మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా సబితా ఇంద్రారెడ్డి. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా హుటాహుటిన కొత్తూరు గ్రామం చేరుకొని రాజు మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ రాజు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థి సంఘం రద్దుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం




మిర్యాలగూడ, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థి సంఘం రద్దు రాజ్యాంగ విరుద్ధమని ఎస్ఎఫ్ఐ మండిపడింది. మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘాన్ని పదవీకాలం పూర్తికాకముందే పక్షపాత ధోరణితో రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. యూనియన్ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న ఈ నిర్ణయం లింగ్డో కమిటీ సిఫారసులను, రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని నల్లగొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైస్‌ఛాన్సలర్ రాజకీయ దురుద్దేశంతో విద్యార్థి హక్కులపై, విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిపై నేరుగా దాడి చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ తక్షణమే రద్దు నిర్ణయం వెనక్కి తీసుకుని, లింగ్డో కమిటీ సిఫారసులను అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేలా బలవంతం అవుతామని హెచ్చరించింది.

## సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్‌కు పాత్రికేయుల చిరు సత్కారం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసిన సందర్భంగా ఐఏఎస్ అధికారి ఎం.నారాయణ్ అమిత్‌కు బుధవారం పాత్రికేయులు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమం సబ్ కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) సమక్షంలో జరిగింది. సత్కారంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జ్ఞాపికను అందజేసి, డ్రై ఫ్రూట్ తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. గత ఒక సంవత్సర కాలంలో పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేకు తోడ్పాటు అందించడం అభినందనీయమని పాత్రికేయులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయడంలో సబ్ కలెక్టర్ వృత్తి ధర్మాన్ని పాటించడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, రంగా శ్రీనివాస్, అస్లాం, ఎం.అయూబ్, ఖాజా నాజిముద్దీన్, యాదగిరి, నాగచారి, మంద సైదులు, బొంగరాల మట్టయ్య, గుండా మహేష్, టీ.రాజారాం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీకి సహకరించాలి: ఏవో రాధ



ఖమ్మం (క్రైమ్ మిర్రర్) నేలకొండపల్లి సొసైటీలో శుక్రవారం నిర్వహించే యూరియా పంపిణీ కార్య క్రమానికి సహకరించాలని ఏవో రాధ సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సొసైటీ వద్ద కూపన్లు ఉన్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కూపన్లతో పాటు పట్టాదారు పాస్ తీసుకురావాలని సూచించారు. పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.

## మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌తో కార్మికులకు సదుపాయం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్): కార్మికులు ఆరోగ్య పరిరక్షణకు మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పిలుపునిచ్చారు. గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బహుకరించిన మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌ను ఎమ్మెల్యే బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, సబ్‌కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని బాధలపురం బాలాజీ రైస్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న 30 మంది కార్మికులకు ఎక్స్‌రేలు చేసి, ఐదు నిమిషాల్లోనే రిపోర్టులు అందజేశారు. ఆధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన ఈ మొబైల్ ఎక్స్‌రే యూనిట్ కార్మికులకు వేగవంతమైన వైద్య పరీక్షలకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం %ఎ% హెచ్ఓ డాక్టర్ కేసా రవి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, జిల్లా అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంట సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. వెంకటరమణ చౌదరి బాబి, మాజీ కోశాధికారి రేపాల అంతయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, రేపాల మధుసూదన్, ఆలగడప పిహెచ్సి డాక్టర్ మోయిద్, ఆశా వర్కర్స్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్పీ ఆఫీస్ రోడ్డు పాత శివాలయం దగ్గరలో నివసిస్తున్న అనిగల సాయి (నిరుద్యోగి) భార్య అనిగల హారికకు కిడ్నీ సమస్య చర్మ సమస్యలు కీళ్లవాపులు తదితర అనేక సమస్యలతో గత ఆరు నెలలుగా ఇబ్బందులకు గురవుతున్నది. వారి దంపతులకు సంతానంగా 5 సంవత్సరాల కొడుకు, 11 నెలల కూతుర అనిగల సాయికి వయసు పైబడిన తల్లి కూడా ఉన్నది. సాయి తన భార్య హారిక చికిత్స నిమిత్తం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ నిత్యం సెలవులు తీసుకుంటున్నాడని ఇటీవలే యాజమాన్యం తనని ఉద్యోగం నుంచి తీసేశారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సాయి కుటుంబం పల్లా కిరణ్ ని సంప్రదించగా పల్లా కిరణ్ యుద్ధ ప్రాతిపదికన వారికి ఆర్థిక సహాయం బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద వికలాంగురాలి కుటుంబానికి అండగా పల్లా కిరణ్ ఖమ్మం స్థానిక శుక్రవారి పేటలో షేక్ బేబీ (65) జన్మతరహా వికలాంగురాలు ముస్లిం మైనారిటీకి చెందిన నిరుపేద కుటుంబం. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన షేక్ బేబీకి దహన సంస్కారాలకు కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం బియ్యం అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.

## వనమహోత్సవ కార్యక్రమం.. పాల్గొన్న కమిషనర్..

**- ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి**

**- మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామ్ రెడ్డి**



చౌటుప్పల్, సెప్టెంబర్ 11, (క్రైమ్ మిర్రర్): చౌటుప్పల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామ్ రెడ్డి, స్థానిక ట్రినిటీ పాఠశాల విద్యార్థులు, మెప్మా విభాగం, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ జి. వెంకటరామ్ రెడ్డి (వడ్ల దాటి) ఊర చెరువు కట్ట పై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ వ్యక్తి తన పుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పండ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, టి ఎం సి కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్ కె రామ్ నారాయణ మూర్తి, బిల్ కలెక్టర్ బాలరాజు, భాస్కర్, మెప్మా, ఆర్ పి లు, కాంట్రాక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా కొనసాగుతున్న నారీశక్తి కార్యక్రమం




నిర్మల్, సెప్టెంబర్ 11 :నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు ప్రతి వారం లాగే ఈ వారం కూడా "నారీశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారీశక్తి" కార్యక్రమంలో భాగంగా ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీతో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారీశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ఈ "నారీ శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వరద నష్టం పై ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష



ఆదిలాబాద్, సెప్టెంబర్ 11 : గురువారం నాడు వరద నష్టంపై ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో భారీ వర్షాలు నష్టం వాటిల్లిన వాటిపై ఎంపి నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శాసన సభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జులతో కలిసి సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో భారీ వర్షాలు వరద నష్టం వాటిల్లిన వివరాలను మంత్రికి వివరించారు. వ్యవసాయ శాఖలో 17, 496 ఎకరాలు, 12,775 మంది రైతులకు నష్టం వాటిల్లిందని, ఆర్ అండ్ బి మిషన్ భగీరథ, పంచాయితీరాజ్, టీడబ్ల్యూఈడి ఐటిడిఏ, మున్సిపల్, ఇరిగేషన్, ఎన్పిడిసిఎల్ శాఖలకు సంబంధించిన నష్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో నష్టం వాటిల్లిన నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా అన్ని సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే రిమ్స్ ఆసుపత్రి లో పెండింగ్ లో ఉన్న పనులను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి



నిర్మల్, సెప్టెంబర్ 11 :నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, పాల్గొన్నారు. ఈ మేరకు నిర్మల్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ధర్మసాగర్ లేక్ వ్యూ పాయింట్ ను ప్రారంభించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆర్థిక ప్రయోజనాలు, ఆదివాసీలకు ఇండ్ల పట్టాలను మరియు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లాలో ఇటీవల సంభవించిన వరదలపై జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో జరిగిన పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని, ప్రతీ ఒక్క రైతును ఆదుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, మహిళలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న, చోరికి గురైన 100సెల్ ఫోన్లను భాదితులకు అప్పజెప్పిన పోలీసులు



సూర్యాపేట, సెప్టెంబర్ 11 : మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా **www.ceir.gov.in (CEIR)** అప్లికేషన్ నంధు నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నర్సింహా తెలిపారు. జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన సుమారు 20 లక్షల విలువగల 100 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు ప్రజల భద్రతలో కృతనిచ్ఛయంతో పని చేస్తుందని తెలిపారు. తప్పులు చేసే వాళ్లకు ఫ్రెండ్లీ పోలీస్ ఉండదన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా ఫోన్ చేస్తే నమ్మవద్దు, డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధం అని తెలిపారు. మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 100 ఫోన్లను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది.

## యువతకు కౌన్సిలింగ్ నిర్వహించిన కోదాడ డివిజన్ షీ టీం సిబ్బంది




కోదాడ, సెప్టెంబర్ 11: సూర్యాపేట జిల్లా షీ టీం బృందాలు మహిళా, బాలికల రక్షణలో భాగంగా ప్రతిరోజు రద్దీగా ఉండే ప్రాంతాలు మాల్స్, థియేటర్స్, కళాశాలలు, బస్టాండ్ ల వద్ద నిఘా గస్తీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం రోజు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో కొంతమంది యువతకు కోదాడ డివిజన్ షీ టీం వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి అలవాటు కలిగి ఉండాలని మహిళల పట్ల, బాలికల పట్ల, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని సూచించారు. హెయిర్ స్టైల్ మన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. పట్టణంలో బైకులపై అడ్డగోలుగా రైడ్స్ నిర్వహించవద్దని నిదానంగా వెళ్లాలని సూచించారు. మహిళా సంబంధిత కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని చదువులు, ఉద్యోగాలు, విదేశాలకు వెళ్ళడం వంటి సమస్యలు తలెత్తుతాయాని వారికి వివరించడం జరిగినది.

## మీ కష్టానికి తగిన గౌరవం తప్పక లభిస్తుంది



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 11 : గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న 400 మంది పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు మరియు యూనిఫారాలను స్థానిక ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు కష్టపడి పనిచేస్తున్నందుకే మన నగరం పరిశుభ్రంగా ఉందన్నారు. మన నగరం మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిందన్నారు. అందుకే మీపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించి, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలను అందించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లకు నా ధన్యవాదాలు తెలుపుతూ కలిసి మన మహబూబ్ నగర్‌ను మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దుదాం అన్నారు.

## మహబూబ్ నగర్ అభివృద్ధికి మరో ముందడుగు



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 11 : మహబూబ్ నగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో రూ. 81 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి స్థానిక ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్నెం మాట్లాడుతూ ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకు రూ. 35 లక్షలతో పార్కింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యా నిధి ద్వారా యువ న్యాయవాదులు, మహిళా న్యాయవాదుల కోసం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్, కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్ రూ. 5 లక్షల విరాళం అందజేసినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్, మెడికల్, ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా అభివృద్ధి చేయడమే మన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రావు, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుర్మయ్య, ఇసి సభ్యులు ఇలియాజ్, కృష్ణ, రమేష్ తదితరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి ఒక్కరోజులో కాదు, కానీ కలిసి ముందడుగు వేసి మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుదాం అన్నారు.

## అడవులను కాపాడటం మన అందరి గురుతరమైన బాధ్యత



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 11 : అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అమరవీరులకు పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను కాపాడుతూ ప్రాణాలను అర్పించిన అటవీ సిబ్బంది కృషి నిజంగా ప్రశంసనీయమైనది అన్నారు. అడవులు వర్షాలు కురవడానికి, రైతుల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. టూరిజం అభివృద్ధిలో కూడా అటవీ శాఖ అధికారుల పాత్ర ఎంతో గొప్పదని, ఇకో టూరిజాన్ని ప్రోత్సహించడంలో వారంతా ముఖ్యమైన భాగస్వాములు అని అన్నారు. మన మహబూబ్ నగర్ లో విస్తారమైన అడవులు ఉండటంతో చిరుతలు వంటి వన్యప్రాణులు జనావాసాలకు దగ్గరవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా, సమతుల్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎఫ్ఓ సత్యనారాయణ, ఎఫ్డిఓ గణేష్, ఎఫ్ఆర్ఓ అబ్దుల్ హై, కమాలుద్దీన్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ప్రకృతిని కాపాడుతూ హరితమైన భవిష్యత్తును నిర్మిద్దాం అన్నారు.

## భవిష్యత్తు మీదే.... 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 11 : గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లా బోయపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మార్కులు సాధించేందుకు కష్టపడి చదవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. మన మహబూబ్ నగర్ పిల్లల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన %×××% కళాశాలలో సీటు సంపాదించి మీ స్వప్నాలను సాకారం చేసుకోవాలని సూచించారు. బోయపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. త్వరలో డిజిటల్ స్టడీ మెటీరియల్స్ అందించి విద్యార్థులకు మరింత తోడ్పాటు అందిస్తాం అన్నారు. శ్రద్ధగా చదివి, లక్ష్యాన్ని చేరుకునేందుకు ముందడుగు వేయండన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ నాయకులు సిజె బెనహార్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, దండోర నర్సింహులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మోతిలాల్, జాజి మొగ్గ నర్సింహులు, శరత్ చంద్ర, రాషెద్ ఖాన్, ఖాజా పాషా, నాయకులు జాజి మొగ్గ నర్సింహులు, బ్యాగరి వెంకటస్వామి, రామాంజనేయులు, అబ్దుల్ హక్, దేవేందర్ నాయక్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం కలిసి ముందడుగు వేయండని పిలుపునిచ్చారు.

## మహబూబ్ నగర్ అభివృద్ధికి మరో ముందడుగు



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 11 : మహబూబ్ నగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో రూ. 81 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి స్థానిక ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్నెం మాట్లాడుతూ ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకు రూ. 35 లక్షలతో పార్కింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యా నిధి ద్వారా యువ న్యాయవాదులు, మహిళా న్యాయవాదుల కోసం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్, కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్ రూ. 5 లక్షల విరాళం అందజేసినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్, మెడికల్, ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా అభివృద్ధి చేయడమే మన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రావు, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుర్మయ్య, ఇసి సభ్యులు ఇలియాజ్, కృష్ణ, రమేష్ తదితరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి ఒక్కరోజులో కాదు, కానీ కలిసి ముందడుగు వేసి మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుదాం అన్నారు.

## జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



కల్వకుర్తి, సెప్టెంబర్ 11 : రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చునని, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే రాజమార్గమని కల్వకుర్తి పట్టణ సీఐ నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

## బాల్యవివాహాలు – పరిణామాలు – చట్టపరమైన రక్షణ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



బిజినపల్లి, సెప్టెంబర్ 11 : నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు బాల్య వివాహాలు – పరిణామాలు – చట్టపరమైన రక్షణ అనే అంశం పై వ్యాస రచన మరియు బాల బాలికలపై సోషల్ మీడియా ప్రభావం – లాభనష్టాలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఎంఇఒ పల్లెర్ల రఘునందన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. బాలకృష్ణ రెడ్డి, జిహెచ్ఎం లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి వెంకటేష్, గీత.. ద్వితీయ బహుమతి, అక్షర, ప్రవళిక...తృతీయ బహుమతులు జ్ఞానేశ్వరి, శివరాం గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రం సిబ్బంది మిద్దె బాలయ్య, ఎంఐఎస్ పానుగంటి ప్రభాకర్, మెసెంజర్ తిరుపతయ్య, సిసిర్పి పి.చంద్రశేఖర్, సాంబశివ మరియు రామస్వామి పాల్గొన్నారు.

## భారీ వర్షం కారణంగా అతలాకుతలమైన జనగామ



జనగామ, సెప్టెంబర్ 11 : జనగామ జిల్లాలో గురువారం సాయంకాలం నుండి పడుతున్న భారీ వర్షం వల్ల చెంపకిల్స్ కొండ ప్రాంతంలో ఎన్ హెచ్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో భారీగా వర్షపు నీరు చేరి జలమయం అయిపోయింది. ఈ వర్షపు నీరులో పెద్దపెద్ద నడుముల లోతు గుంటలు ఉండడం వల్ల జనగామ నుండి చేర్యాలకు పోతున్న రెండు కార్లు ప్రమాదానికి గురై దిగబడ్డాయి. ఈ విషయం తెలిసి జనగామ సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి అజారుద్దీన్, ఆవుల శ్రీనివాసరెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్ సహాయంతో కారు సురక్షితంగా బయటికి తీపించడం జరిగింది. ఈసందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకగా నడుస్తున్నాయని ఇదే సందర్భంలో వర్షాకాలం కావడం వల్ల వర్షాలు పడ్డప్పుడు వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేదని తెలియని ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి కూడా వర్షం పడే సూచన ఉన్నది కాబట్టి తక్షణం ఎన్ హెచ్ అధికారులు స్పందించి ఈ రోడ్డుపై నీటి నిల్వలు ఉండకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వర్షం తీవ్రత పరిస్థితి ఉన్నందున అన్ని శాఖల అధికారులు అలర్ట్ చేసి రహదారులపై కలువర్టులు అదే రకంగా గానుగుపాడు బ్రిడ్జి వద్ద వాగు ఉధృతంగా పారుతున్నందున పోలీసు రెవెన్యూ సిబ్బందిని రిస్క్ టీములను ఏర్పాటు చేయాలని నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మంత్రి జూపల్లి



బోరజ్, సెప్టెంబర్ 11 : ఆదిలాబాద్ బోరజ్ మండలంలోని పిప్పరవాడలో నూతన ఇందిరమ్మ ఇల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు.

లబ్దిదారులతో కలిసి గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి, జైనథ్ మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

**– దేశవ్యాప్తంగా పాల్గొన్న 500 మంది ప్రతినిధులు**

జోధ్ పూర్,సెప్టెంబర్ 11 :ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే)131వ జాతీయ సమావేశాలు రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. స్థానిక మహేశ్వరి భవన్ లో మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలను జోధ్ పూర్ మాజీ మహారాజ్, మాజీ రాజ్యసభ సభ్యులు గజ్ సింగ్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రతిష్టాత్మకమైన జోధ్ పూర్ నగరంలో ఈ సమావేశాలు జరగడం సంతోషకరమని, దేశం నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులందరికీ అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యతను ప్రదర్శించడం ద్వారా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం అయిన మీడియా పాత్ర మహోన్నతమైందని, ప్రజలను, రాజకీయ నాయకులను అప్రమత్తం చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందని అన్నారు. మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయని, ఒకప్పటి జర్నలిజం ఇప్పుడు లేదని, సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ వచ్చిన తర్వాత వార్తల్లో ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కాకుండా అయోమయంలో పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తల వల్ల ప్రమాదం ఉందని, వాస్తవాలను ముందుకు తెచ్చి వ్యక్తిగత పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా నిర్భయంగా తప్పుడు వార్తలను అరికట్టి, వాస్తవాలను ప్రజల్లోకి చేరవేయడానికి పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. డిజిటల్ యుగంలో పెన్ను శక్తి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఐఎఫ్ డబ్ల్యూజే లాంటి జర్నలిస్టు సంఘాలు జర్నలిజం పరిరక్షణ, జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని గజ్ సింగ్ కోరారు. ఈ సమావేశాల్లో జోధ్ పూర్ మేయర్ కుంతీ దేవ్డా మాట్లాడుతూ పాత్రికేయులు నిష్పక్షపాతమైన వార్తలను ప్రజలకు చేరవేయడం ద్వారా ఆయా రంగాల్లో మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. కర్ణాటక ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అయేషా ఖానూమ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, నైతిక విలువల పరిరక్షణ పాత్రికేయుల చేతుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 500 మంది పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం నుంచి 30 మంది జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాల్లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు ఉపేందర్ సింగ్ రాథోడ్, మోహన్ కుమార్(బీహార్), ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, కార్యదర్శులు విశ్వదేవరావు(ఉత్తర ప్రదేశ్), పులిపలుపుల ఆనందం(తెలంగాణ), కె.శాంతకుమారి(కర్ణాటక), బెనుధర్ పాండ(ఒరిస్సా), జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయకుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపూరావు, కంతేటి రమాదేవి, దూమర్ల భాస్కర్,






మోయిజ్, పర్కాల సమ్మయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టులు రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

## దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పనులు పూర్తి చేయాలి



నారాయణపేట, సెప్టెంబర్ 11 : దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ సందర్శించి రివ్యూ చేయడం జరిగింది. బ్యాలెన్స్ పనులు తొందరగా కంప్లీట్ చేయవలసినదిగా ఆదేశించడం జరిగినది. ఇందులో టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ, రతన్ కుమార్ ఓఎస్డి టెస్కో హైదరాబాద్, శ్రీలత టెస్కో హైదరాబాద్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ డి.బాబు, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ మహబూబ్ నగర్ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



నారాయణపేట, సెప్టెంబర్ 11 : నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు గురువారం రోజు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం లోని లింగాల్ చెడ్, కొత్తపల్లి, బూనీడు, నిడ్జింత గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఎన్.నాగేశ్వరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు. సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, గిరిజన హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వయోవృద్ధుల చట్టం , పోక్సో యాక్ట్, చైల్డ్ లేబర్ యాక్ట్, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, వరకట్న నిషేధ చట్టం మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణరావు ఎంపీడీఓ, మోహన్, నరేష్, ప్రశాంత్, ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీలు శివరాజ్, శ్రీను, పారాలీగల్ వాలంటీర్స్, తదితర గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధర్నా



కౌడిపల్లి, సెప్టెంబర్ 11 మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ 50 ఎంవీఏ బూస్టర్ ను అక్రమంగాను సదాశివపేట్ కు మార్చి దానికి బదులుగా 10/16 ఎంవీఏ ని పెట్టడం వలన కౌడిపల్లి, కుల్చారం, చిలప్ చేడ్ మండలాలలో లోవోల్టేజ్ సమస్యతో రైతుల పంటలు ఎండిపోతుండడం మరియు యూరియా దొరకపోవడం వల్ల యూరియా వారికి సరైన టైమ్ కు అందించకపోవడం ఎరువుల దుకానుల పొంటి తిరగడం మరియు వోల్టేజ్ సమస్యతో పంపుసెట్లు పాడవడం రాత్రి రెండు గంటల తర్వాత త్రీఫేస్ కరెంటును ఇవ్వడంవలన రైతులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. రైతు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. రైతులకు మద్దతుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు,రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సునితారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. కౌడిపల్లి విద్యుత్ అధికారులు ఏడీ రమణారెడ్డి, ఏఈ శరత్ కుమార్, ఎమ్మెల్యే వద్దకు చేరుకుని సదాశివపేట నుండి బూస్టర్ ను వారం రోజుల వ్యవధిలో తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ లో అమరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు ఎమ్మెల్యే సునితా రెడ్డి ఇచ్చిన మేమురండాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి చేయకపోయినా 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తామని కళ్ళ బొల్లి మాటలు చెప్పి పూర్తిగా ఇవ్వకుండా రైతులకు ఇబ్బంది కలిగిస్తున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఉచిత నాణ్యమైన కరంటును సరఫరా చేయాలని, జీలుగ విత్తనాలు, అడుగు మందు రైతులకు సరిపడ యూరియా బస్తాలను ఇవ్వాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి డెంగ్యూ, మలేరియా, టైయిఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రజ్వరిల్లు తున్నాయన్నారు. జిల్లా కలెక్టరు నిధులు మంజూరులో అలసత్వం చూపుతున్నారన్నారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మూడు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో లక్ష్యం చేరుకోవాలి

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 :నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్, ఇంటర్ కేజీబీవీలు, ఇతర సంక్షేమ శాఖల ఇంటర్మీడియట్ తరగతుల కళాశాలలు , ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్ లు లెక్చరర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు, కళాశాలల్లో మైనర్ రిపేర్లు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటీ పరీక్షలకు శిక్షణ, చర్యలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అంశాలపై ఆయన సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 83 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరంలో 100% ఎన్‌రోల్ కు కృషి చేయాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలని అన్నారు. లెక్చరర్స్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని అన్నారు. అడ్మిషన్లలో నిర్దేశిత లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, అవసరమైన మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా నాణ్యతను మెరుగుపర్చడమే కాకుండా, విద్యార్థుల అడ్మిషన్లు, ఫలితాలు, మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షల శిక్షణ తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌పై నేను వ్యక్తిగతంగా దృష్టి పెట్టి, ప్రతి నెలా ఒక సమీక్షా సమావేశం నిర్వహిస్తాను. ఈ సమీక్షలో కళాశాలల వారీగా అడ్మిషన్ల స్థితి, ఇంటర్ ఫలితాల శాతం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, అవసరమైన మరమ్మతులు వంటి అంశాలను పరిశీలిస్తాను. ప్రతి సమావేశంలో లక్ష్యాలను నిర్ణయించి, వాటిని చేరుకునేలా ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు కృషి చేయాలి అని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావాలంటే పాఠశాలలు, కళాశాలలు ఒకే లక్ష్యంతో కృషి చేయాలి. దీని కోసం ప్రతినెలా జరుగుతున్న సమీక్షలు బలోపేతం కావడానికి ఉపకరిస్తాయి అని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థుల ఫలితాలను మెరుగుపరచడం ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ యొక్క ప్రధాన బాధ్యతగా భావించాలి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటర్మీడియట్ ఫలితాలు తప్పకుండా సాధించాలి. ప్రతి కళాశాలలో బోధన నాణ్యతను పెంచడం, రెగ్యులర్ టెస్ట్‌లు నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపించడం ద్వారా రిజల్ట్స్ మెరుగుపడతాయి. మనం అనుకున్న లక్ష్యం చేరే వరకు నిరంతర కృషి అవసరం అని కలెక్టర్ అన్నారు. అలాగే ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు,



పాఠశాల వాతావరణం, లెక్చరర్ల బోధనా ప్రమాణాలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఫలితాలను మెరుగుపరచడంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతి రంగంలోనూ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల అభ్యాసానికి అవసరమైన పాఠశాల భవనాలు, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వసతి గృహాలు, స్కాలర్‌షిప్‌లు, పోషకాహార భోజనం వంటి అన్ని సౌకర్యాలను అందిస్తోంది. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ చదువులో రాణించాలి అని కలెక్టర్ సూచించారు. అలాగే, పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యా లక్ష్యాలు సాధించేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు సీ హెచ్ సీ పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్





మద్దూరు, సెప్టెంబర్ 11 : నారాయణపేట జిల్లా మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సీహెచ్సీ ని ఆమె తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. కాడ నుంచి మంజూరైన రూ.25 లక్షల నిధులతో చేపట్టే ఆస్పత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్ ఎం ఓ పావని ని అడిగారు. అలాగే ఆస్పత్రికి మంజూరైన రూ.30 లక్షల జనరేటర్ వినియోగం గురించి వాకబు చేశారు. ఇంకా ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంపౌండ్ వాల్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, త్వరలోనే జనరేటర్ వినియోగంలోకి తీసుకువస్తామని పావని తెలిపారు. ఆస్పత్రికి సంబంధించి అండర్ గ్రౌండ్ వైరింగ్ సిస్టం అవసరమని పావని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించి కాడ నిధుల నుంచి పనులు చేయించాలని సూచించారు. అవసరమైన మందులు ముఖ్యంగా పాము కాటు మందులు (యాంటీ వీనం) అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా రిక్వైర్మెంట్స్ ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పూర్తి నివేదికను తయారు చేసుకోవాలని సూచించారు.

## వరద నష్టంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



నారాయణపేట, సెప్టెంబర్ 11: జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాలకు రోడ్లు, భవనాలు, కల్వర్టు స్కూల్ భవనలు, వసతి గృహాలు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు ఏమైనా నష్టం కలిగితే తాత్కాలిక మరమతులకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. వరద నష్టంపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులతో ఎఫ్ డీ ఆర్( ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) పై సమీక్ష జరిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగిన కుంటలు, చెరువులు, రోడ్ల మరమ్మతులకు సంబంధించి శాఖల వారీగా ఆయా మండలాల ఈఈ, డీఈలు, ఏఈలు తయారుచేసిన ప్రతిపాదనలు, నివేదికలు, అవసరమైన నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, పిఆర్ ఈఈ హిర్యా నాయక్, ఆర్%డ%బి ఈఈ వెంకట రమణ, నీటిపారుదల శాఖ ఈ.ఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఏఈ మహేష్, డిఈ, ఏఈ లు పాల్గొన్నారు.

## అటవి శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట, సెప్టెంబర్ 11 : జిల్లాలో ఉన్న అటవీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం కలెక్టర్ చాంబర్లో అటవీ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అటవీ భూములు లింగంపల్లి, చిన్న జట్రం, బోయిన్పల్లి, కోటకొండ, అమ్మిరెడ్డిపల్లి, తిరుమలపూర్, అభంగాపూర్, ఎక్లాస్పూర్, బెహరం కొండ, ధన్వాడ మండలంలోని కొండాపూర్, కిష్టాపూర్ గుట్టూరు, మద్దూరు, పల్లెర్ల తదితర గ్రామాలలో అటవి భూమి ఉందని తెలిపారు. పిఓబి భూభారతి క్రింద కొన్ని టాలీ కావడం లేదని అధికారులు తెలిపారు. అసైన్మెంట్ ల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ వెరిఫై చేయాలి తహసీల్దార్ లు సర్వే నెంబర్ ద్వారా రికార్డ్స్ వెరిఫై చేయాలని వారం రోజుల పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. శ్రీను ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఏడి సర్వేయర్ ఆర్డిఓ రామచందర్ నారాయణపేట తాసిల్దార్ అమరేందర్ ధన్వాడ తహసీల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ, ఎంపీ డీకే అరుణ చీరపటాలకు క్షేరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

క్రిష్ణ, సెప్టెంబర్ 11 :కరోనా కాలం నుంచి కృష్ణ రైల్వే స్టేషన్ లో రద్దు చేసిన మూడు రైళ్ల స్టాప్ లను రైల్వే అధికారులు పున ప్రారంభించారు. పాలమూరు ఎంపి డికే అరుణ కృషితో ప్రయాణికుల అందరి కల సాకారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2019 నుంచి కృష్ణ రైల్వే స్టేషన్ లో అప్పట్ వరకు స్టాప్ ఉన్న కోయంబత్తూర్ – లోకమాన్య తిలక్ రైలు, ముంబై – చెన్నై రైలు, చెన్నై – ముంబై రైళ్ళ స్టాప్ లను రైల్వే అధికారులు రద్దు చేశారు. దాంతో ఈ ప్రాంత ప్రజలు ఆయా రూట్లలో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైళ్ళ స్టాప్ లను పునరుద్ధతించాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు అమర్ కుమార్ దీక్షిత్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అనేక ఆందోళన కార్యక్రమాలు కేంద్ర మంత్రులకు అధికారులకు వినతులు సమర్పించారు. అయినా ఫలితం లేకపోయింది.పాలమూరు ఎంపిగా డికే అరుణ గెలుపొందాక బిజెపి నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. స్పందించిన ఎంపి డికే అరుణ రైల్వే మంత్రి,అధికారుల దృష్టికి తీసుకెళ్లి రద్దు అయిన రైళ్ల స్టాప్ లను పునరుద్ధరింప చేయడానికి కృషి చేశారు. దాంతో గురువారం కృష్ణ రైల్వే స్టేషన్ లో బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నరసప్ప ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు




జరుపుకుంటు ప్రధాన నరేంద్ర మోడీ, ఎంపి డికె అరుణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జెనరల్ మేనేజర్ కు ధన్యవాద తీర్మానం కాపీ స్టేషన్ మాస్టర్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్, బిజెపి ఉమ్మడి జిల్లా అద్యక్షుడు నల్లే నరసప్ప, జిల్లా నాయకులు బలరాం రెడ్డి, మాజీ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, మాజీ నియోజకవర్గం కన్వీనర్ కర్నే స్వామి మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్, జిల్లా నాయకులు వాకిటి మల్లేష్, ప్రధాన కార్యదర్శులు డి. రాఘవేంద్ర, కే.తిమ్మప్ప, మక్తల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డ్, మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహాదేవప్ప, నాయకులు బర్మాన్పోళ్ల సురేష్, శంకర్ నాయక్,మలరెడ్డి గౌడ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి



నారాయణపేట, సెప్టెంబర్ 11: సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. అన్ని వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు. కోస్గి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, రక్త పరీక్షల గది, మెయిల్, ఫిమేల్, చిన్నపిల్లల వార్డులతో పాటు రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలోని వైద్య బృందంతో ఆస్పత్రి ప్రగతి, పనితీరుపై సమీక్ష జరిపారు. ఆస్పత్రికి సంబంధించిన ప్రగతి నివేదికను, పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, అడ్మిషన్, డిశ్చార్జి వివరాలతో పాటు సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అందించిన వైద్య సేవల పూర్తి వివరాలు, ఆస్పత్రికి అవసరమైన సదుపాయాలు సౌకర్యాలు ఏమేమి అవసరమో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని డిసిహెచ్ఎస్ డా. మల్లికార్జున్ ను ఆదేశించారు.